క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌ది ఎప్పుడూ ప్రజాపక్షమే

• మంత్రి కొప్పుల ఈశ్వర్



పార్టీలో చేరిన వారితో మంత్రి ఈశ్వర్

గొల్లపల్లి: బీఆర్‌ఎస్‌ది ఎప్పుడూ ప్రజాపక్షమేనని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బుధవారం రాత్రి రంగదాముని పల్లిలో పర్యటించారు. రూ.3.80 కోట్లతో రోడ్డు, బ్రిడ్జి పనులను ప్రారంభించారు. రంగదాముని పల్లి ఉపసర్పంచ్‌ చారి కాంగ్రెస్‌ను వీడి, బీఆర్‌ఎస్‌లో చేరగా కండువా కప్పి, ఆహ్వానించారు. పలువురు పార్టీలో చేరారు. ఎంపీపీ శంకరయ్య, జెడ్పీటీసీ సభ్యుడు జలంధర్‌, వైస్‌ ఎంపీపీ సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్‌, సర్పంచ్‌ హన్మంతరెడ్డి తదితరులున్నారు.

వచ్చే నెలలో సమీకృత మార్కెట్‌ ప్రారంభం



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌

జగిత్యాలటౌన్‌: జగిత్యాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో నూతనంగా రూ.4 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్‌ను మంత్రి కేటీఆర్‌ అక్టోబర్‌ మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌ తెలిపారు. బుధవారం మార్కెట్‌ నిర్మాణ పనులను పరిశీలించి, కాంట్రాక్టర్‌, అధికారులకు సూచనలు చేశారు. మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కౌన్సిలర్‌ వాణి, సహకార సంఘం డైరెక్టర్‌ లింగన్న, యూత్‌ అధ్యక్షుడు గిరి తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల బలోపేతానికి కృషి



ప్రొసీడింగ్‌ కాపీలు అందిస్తున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లిరూరల్‌: కుల సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. బండలింగాపూర్‌లో గౌడ సంఘ భవనం, ముదిరాజ్‌ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు సంబంధించిన ప్రొసీడింగ్‌ కాపీలను బుధవారం అందజేశారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్‌ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోరుట్ల బీఆర్‌ఎస్‌ అభ్యర్థి సంజయ్‌, ఎంపీపీ సాయిరెడ్డి, వైస్‌ఎంపీపీ రాజేందర్‌, సర్పంచ్‌ అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్‌

మల్యాల: నూకపల్లి డబుల్‌ బెడ్‌రూం ఇళ్ల కాలనీలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ బుధవారం రూ.39 లక్షల విలువైన పైపులైన్‌, ట్యాంక్‌ నిర్మాణ తదితర అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్‌, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులు సవరించాలి

మెట్‌పల్లి: లోపాలు లేకుండా ఓటరు జాబితా రూపొందించాలని బీజేపీ పార్లమెంట్‌ కోకన్వీనర్‌ గుంటుక సదాశివ్‌ కోరారు. బుధవారం తహసీల్దార్‌ను కలిసి, జాబితాలో ఉన్న లోపాలను వివరించారు. మృతి చెందిన పలువురి పేర్లను తొలగించలేదని, కొందరి పేర్లు రెండు, మూడుసార్లు వచ్చాయని, మరికొందరి పేర్లు గల్లంతయ్యాయని తెలిపారు. బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుల నియామకం

ధర్మపురి/కొండగట్టు: నియోజకవర్గంలోని వివిధ మండలాలకు ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులను రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌ బుధవారం నియమించారు. ధర్మపురి మండలానికి కత్తెరపాక రామకృష్ణ, ధర్మపురి టౌన్‌కు దుమ్మళ్ల పూర్ణచందర్‌, గొల్లపల్లికి బుసార్తి రాకేశ్‌, ధర్మారానికి అరుగుల మనోజ్‌, పెగడపెల్లికి తోట నితిన్‌, బుగ్గారం మండలానికి గజ్జెల వినయ్‌, కొడిమ్యాల మండలానికి నాచుపెల్లికి చెందిన తాళ్లపెల్లి విక్రమ్‌ గౌడ్‌ నియమితులయ్యారు. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.



తరలుతున్న కొండగట్టు ఆలయ గణేశుడు..



మల్లాపూర్‌లో గణేశుని నిమజ్జనం



పెగడపల్లి: నృత్యం చేస్తున్న మహిళలు, బాలికలు



మెట్‌పల్లి: డీఎస్పీ చేతులమీదుగా నీరందిస్తున్న ముస్లింలు

గణపయ్యా.. వెళ్లిరావయ్యా!



మాదాపూర్‌లో హారతి ఇస్తున్న జెడ్పీటీసీ లావణ్య



రాయికల్‌: మేరు సంఘం గణనాథుని శోభాయాత్ర



ఇబ్రహీంపట్నం: వేములకుర్తిలో..



మోరపల్లిలో..

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బుధవారం వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. ప్రతిమలను ప్రత్యేక వాహనాల్లో ఉంచి, డబ్బుచప్పుళ్ల మధ్య చెరువుల వద్దకు తరలించి, నిమజ్జనం చేశారు.

సారంగాపూర్‌: సారంగాపూర్‌, బీర్‌పూర్‌ మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహించారు. యువత, చిన్నారులు నృత్యాలతో గణేశుడిని చెరువుల వద్దకు తరలించారు. దుబ్బరాజన్న ఆలయ వినాయకుని ప్రతిమను నిమజ్జనం చేశారు. సారంగాపూర్‌, బీర్‌పూర్‌ ఎస్సైలు తిరుపతి, గౌతంపవార్‌ల ఆధ్వర్యంలో పోలీస్‌ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

కొండగట్టు: స్థానిక శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన గణేశుని విగ్రహాన్ని బుధవారం నిమజ్జనం చేశారు. చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి, నిత్యాన్నదాన సత్రం సమీపంలోని పాత కోనేరులో నిమజ్జనం చేశారు. ఆలయ ఈవో టి.వెంకటేశ్‌, చైర్మన్‌ టి.మారుతిస్వామి తదితరులున్నారు

మెట్‌పల్లి: పట్టణంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. విగ్రహాలను ఊరేగింపుగా వట్టివాగు వద్దకు తీసుకెళ్లి, నిమజ్జనం చేశారు. యువకులు నృత్యాలతో హోరెత్తించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బుగ్గారం: మండలంలోని పలు గ్రామాల్లో గణేశుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. డీజే, డప్పుచప్పుళ్ల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. పోలీసుల బందోబస్తు నిర్వహించగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. యశ్వంతరావుపేటలో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న యువతకు బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్‌ దుస్తులు పంపిణీ చేశారు.

జగిత్యాలరూరల్‌: జగిత్యాల అర్బన్‌ మండలంలోని తిప్పన్నపేట, గోపాల్‌రావు పేట, జగిత్యాల రూరల్‌ మండలంలోని వెల్దుర్తి, మోరపల్లి, తాటిపల్లి, అంతర్గాం, కల్లెడ, లక్ష్మీపూర్‌, బాలపల్లి, హైదర్‌పల్లి, చల్‌గల్‌ గ్రామాల్లో బుధవారం సాయంత్రం వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించారు. గణనాథుని విగ్రహాలను చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.

పెగడపల్లి: మండంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు, యువత, మహిళలు, చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. చెరువుల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. ఎస్సై సతీశ్‌ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రాయికల్‌: పట్టణంతోపాటు మండలంలోని 32 గ్రామాల్లో బుధవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎస్సై అజయ్‌ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాములపల్లి, గొల్లిపల్లి, శ్రీరాములపల్లి, చిల్వాకోడూర్‌, చందోలి, అబ్బాపూర్‌, గోవిందుపల్లి గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శోభయాత్రలో భాగంగా యువకులు మహిళలు కోలా టాలు ఆడుతూ సందడి చేశారు. అనంతరం గ్రామ శివారులోని ఊర చెరువులో నిమజ్జనం చేశారు.

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనం వెళ్లే రూట్లలో ఉన్న 8 సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులను మోహరించారు. అలాగే టవర్‌సర్కిల్‌, తీన్‌ఖని చౌరస్తా, లడ్డుఖాజా హోటల్‌, మంచినీళ్ల బావి, చింతకుంట చెరువు, కొత్తబస్టాండ్‌, తహసీల్‌ చౌరస్తాల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ వెంకటస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు.

కథలాపూర్‌: మండలంలోని గ్రామాల్లో బుధవారం రాత్రి వినాయకుడి నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. యువకులు నృత్యాలు, భజనలు చేస్తూ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు.

మల్లాపూర్‌: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బుధవారం వినాయక ప్రతిమలకు నిమజ్జనం నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య యువకుల నృత్యాలు, మహిళల కోలాటం ఆకట్టుకున్నాయి. తహసీల్దార్‌ వీర్‌సింగ్‌, ఎస్సై నవీన్‌కుమార్‌, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరోజన, వైస్‌ ఎంపీపీ నాగేశ్‌, ఇతర ప్రజాప్రతినిధులున్నారు.



దుబ్బరాజన్న ఆలయ వినాయకుని నిమజ్జనం..



కథలాపూర్‌లో..

మెట్‌పల్లిరూరల్‌: మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథుని విగ్రహాలను బుధవారం నిమజ్జనం చేశారు. డప్పుచప్పుళ్లు, కోలాటం ఆటపాటలతో సందడి వాతావరణం నెలకొంది.

కోరుట్ల రూరల్‌: మాదాపూర్‌లో యువ, ఫ్రెండ్స్‌, గణేశ్‌ యూత్‌ల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లు, సన్నాయి వాయిద్యాల మధ్య విగ్రహాలను గ్రామ శివారులోని వాగులో నిమజ్జనం చేశారు. జెడ్పీటీసీ లావణ్య, సర్పంచ్‌ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజేశ్‌, విండో చైర్మన్‌ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యశ్వంతరావుపేటలో..



శ్రీరాములపల్లిలో..



మెట్‌పల్లి మారుతినగర్‌లో గణేశుని మాస్కులతో చిన్నారులు



చింతకుంట చెరువు వద్ద డీఎస్పీ వెంకటస్వామి, పోలీసులు

గణనాథునికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్‌ వసంత



నేరెల్లలో డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌..

జగిత్యాలరూరల్‌: జాబితాపూర్‌, తక్కళ్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో జెడ్పీ చైర్‌పర్సన్‌ వసంత బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్‌లు మమత, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

సారంగాపూర్‌: పలు గ్రామాల వినాయక మండపాల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పూజలు చేశారు. సారంగాపూర్‌ శ్రీసీతారామాలయంలో ఆలయ చైర్మన్‌ కొక్కు రాజయ్య ఆయనను శాలువాతో సత్కరించారు.

కథలాపూర్‌: పలు గ్రామాల్లోని మండపాల వద్ద పూజలు, అన్నదానం చేపట్టారు. గంభీర్‌పూర్‌లో కాంగ్రెస్‌ నేత ఆది శ్రీనివాస్‌ పూజలు చేశారు.

మల్లాపూర్‌: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బుధవారం గణేశుని మండపాల వద్ద పూజలు చేశారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

జగిత్యాలరూరల్‌: మోరపల్లి వినాయక మండపంలో విండో చైర్మన్‌ మహిపాల్‌రెడ్డి పూజలు చేశారు.

కోరుట్ల: పట్టణంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి న్యాయవాదులు పూజలు చేశారు. నవతరం యూత్‌ మండపం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నవీన్‌కుమార్‌ అన్నదానం ప్రారంభించారు. ప్రెస్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించగా మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. సీఐ ప్రవీణ్‌కుమార్‌, ఎస్‌ఐ కిరణ్‌కుమార్‌ ఉన్నారు.

ధర్మపురి: నేరెల్ల భీంసేన యూత్‌ గణేశ్‌ మండపంలో డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌ బుధవారం పూజలు చేశారు. నాయకులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌ బాపూజీ అందరివాడు







కొండా లక్ష్మణ్‌ బాపూజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌, ఎమ్మెల్సీ జీవన్‌ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



నివాళి అర్పిస్తున్న భోగ శ్రావణి

జగిత్యాలటౌన్‌: తెలంగాణ సాధనలో కొండా లక్ష్మణ్‌ బాపూజీ కృషి మరువలేనిదని, ఆయన అందరివాడని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. లక్ష్మణ్‌ బాపూజీ 108వ జయంతి సందర్భంగా బుధవారం జగిత్యాలలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే సంజయ్‌, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో లక్ష్మణ్‌ బాపూజీ చిత్రపటానికి గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌ చంద్రశేఖర్‌గౌడ్‌ నివాళి అర్పించారు.

మెట్‌పల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు లక్ష్మణ్‌ బాపూజీ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్‌ వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. పద్మశాలీ వర్గానికి చెందిన మెట్‌పల్లి మొదటి ఎమ్మెల్యే గంగుల భూమయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ రాణవేని సుజాత, వైస్‌చైర్మన్‌ చంద్రశేఖర్‌రావు, కమిషనర్‌ జగదీశ్వర్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని కార్గిల్‌ చౌక్‌ వద్ద గల లక్ష్మణ్‌ బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు నివాళి అర్పించారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ అన్నం లావణ్య, బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌, కమిషనర్‌ రాజేశ్వర్‌, పద్మశాలీ నాయకులున్నారు.

మల్యాల: మండల కేంద్రంలో లక్ష్మణ్‌ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు ముల్క మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇటీవల అగ్నివీర్‌కు ఎంపికైన ఎనగందుల గగన్‌ను సన్మానించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సుదర్శన్‌ తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం నాయకులు లక్ష్మణ్‌ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. సురేశ్‌, రాజేంద్రప్రసాద్‌, గణేశ్‌, రాజు తదితరులున్నారు.

రాయికల్‌: పట్టణంలోని పద్మశాలీ సేవా సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మణ్‌ బాపూజీ విగ్రహానికి మున్సిపల్‌ చైర్మన్‌ మోర హన్మాండ్లు నివాళి అర్పించారు. పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం, ఉపాధ్యక్షుడు శ్రీరాముల సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య, మున్సిపల్‌ కార్యాలయంలో కమిషనర్‌ సంతోష్‌కుమార్‌, వైస్‌ చైర్మన్‌ రమాదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మల్లాపూర్‌: లక్ష్మణ్‌ బాపూజీ ఆశయసాధనకు కృషి చేయాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్‌ అన్నారు. మల్లాపూర్‌లోని బాపూజీ విగ్రహానికి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరోజన, ఎస్సై నవీన్‌కుమార్‌, ట్రాన్స్‌కో సబ్‌ ఇంజినీర్‌ సంతోష్‌, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

17వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె



రాయికల్‌: వంటావార్పు చేస్తున్న అంగన్‌వాడీలు

రాయికల్‌: అంగన్‌వాడీలు సమస్యల పరి ష్కారం కోసం చేస్తున్న సమ్మె బుధవారం 17వ రోజుకు చేరింది. వంటావార్పుతో నిరసన తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు.

పెగడపల్లి: సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు బుధవారం పెగడపల్లిలో మానవహారంగా ఏర్పడి, మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. తమను పర్మినెంట్‌ చేసి, రిటైర్‌మెంట్‌ బెనిఫిట్స్‌ ఇచ్చేవరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

కొండగట్టు: మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్‌ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపెల్లి సత్యం బుధవారం మద్దతు తెలిపారు. వారి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

ధర్మపురి: అంగన్‌వాడీలను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయడం సరికాదని సామాజిక కార్యకర్త మోతె నరేష్‌, రైతు నాయకుడు విక్రమ్‌ అన్నారు. తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు బుధవారం మద్దతు తెలిపారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నేరెల్ల పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు

ధర్మపురి: ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కో–ఆర్డినేటర్‌ రాజలింగం ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మండలంలోని నేరెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట బుధవారం ఆశవర్కర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశాలకు ఉద్యోగ భద్రతతోపాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. రిటైర్‌మెంట్‌ బెనిఫిట్స్‌ రూ.5 లక్షలు ఇవ్వాలని, జీతంలో సగం పెన్షన్‌ ఇవ్వాలని కోరారు. ఆస్పత్రి వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు.

రాయికల్‌: రూ.18 వేల వేతనంతోపాటు పీఎఫ్‌, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌ చేస్తూ ఆశవర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం మూడో రోజుకు చేరింది. రాయికల్‌ మండలంలోని ఒడ్డెలింగాపూర్‌ బస్తీ దవాఖానా ఎదుట నిరసన తెలిపారు. తమకు పీఎఫ్‌, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశవర్కర్లు నీలిమ, వనిత, రమ, సుజాత, కవిత పాల్గొన్నారు.

మల్లాపూర్‌: మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యలయం నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ఆశవర్కర్లు బుధవారం ర్యాలీ చేపట్టారు. పీహెచ్‌సీ మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ వాహినికి వినతిపత్రం అందించారు. తమకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఏటా రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్‌ చేశారు. లయ, శిరీష, సరిత, భూదేవి, ప్రేమలత, లావణ్య, స్వప్న, రమ, వసంత తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మల్యాల: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మల్యాల మండల వైద్యురాలు మౌనిక అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బుధవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులకు సీజనల్‌ వ్యాధులపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థినులు జ్వరాలతో బాధ పడుతుండటంతో డాక్టర్‌ నరేశ్‌ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీడీవో వెంకటేశ్‌, డీపీఎంవో దేవీసింగ్‌ పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్‌: జగ్గాసాగర్‌ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్‌ వర్కర్లకు బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. పలువురికి మందులు అందజేశారు. మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్‌: మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బందికి బుధవారం సారంగాపూర్‌ పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఇచ్చారు. పారిశుధ్య నిర్వహణ అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి రాణిమైత్రీరెడ్డి సూచించారు. ఎంపీడీవో రాజేందర్‌, కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్‌ ఎదుట జీపీ కార్మికుల ధర్నా



భిక్షాటన చేస్తున్న కార్మికులు

గొల్లపల్లి: ఈ నెల 29న కలెక్టరేట్‌ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు జీపీ కార్మికులు తెలిపారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న చిట్యాల నల్ల పోశయ్య మృతికి బుధవారం మౌనం పాటించారు. భిక్షాటన చేసి, మృతుని కుటుంబానికి రూ.3,600 అందజేశారు. మల్టీపర్పస్‌ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. పోశయ్య కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

ఓటుహక్కుపై ప్రచారం

జగిత్యాలజోన్‌: జగిత్యాల కోర్టు ఎదుట ఓటుహక్కు వినియోగంపై న్యాయవాదులు బుధవారం ప్లకార్డులు పట్టుకొని, ప్రచారం చేశారు. ఓటుహక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని బతికించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు కాటిపల్లి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీటి రామకృష్ణారావు, కోశాధికారి కటుకం చంద్రమోహన్‌ తదితరులు పాల్గొన్నారు.